క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్‌నగర్, సుందరయ్యకాలనీ, ఎంపీడీఓ కార్యాలయం వెళ్లే దారిలో సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు నూతన ఓటర్ల సమ్మేళనం

భువనగిరి : పట్టణంలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో నూతన ఓటర్ల సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీజేవైఎం భువనగిరి జోనల్ ఇన్‌చార్జ్ పట్నం కపిల్ అన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకుని నిర్వహించే నూతన ఓటర్ల సమ్మేళనంలో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న వారు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో బీజేవైఎం నాయకులు నరేష్ మణికంఠ, కొండల్ కబుష్కు, మహేష్, ప్రభాకర్, సంతోష్, రోహిత్, లక్ష్మణ్,వంశీ పాల్గొన్నారు.

ఆగ్రో రైతు సేవా కేంద్రం తనిఖీ

మోటకొండూర్: మండలంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాలను మండల తహసీల్దార్ శాంతిలాల్, మండల వ్యవసాయ అధికారి సుబ్బారి సుజాతలు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందేపల్లి గ్రామంలో ని ఆగ్రో రైతు సేవా కేంద్రం లైసెన్స్ రద్దు అయినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, జయరాములు తదితరులు ఉన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి



శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న వైద్యాధికారులు

చౌటుప్పల్ : ఆరోగ్య సూత్రాలు పాటిస్తే రోగాలు ధరిచేరవని జిల్లా ఉప వైద్యాధికారి యశోధ, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ అలివేలు అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణ కేంద్రంలోని బాలికల గురుకులంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శానిటరీ ప్యాడ్స్, రక్తహీనత చిక్కీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసంత, ఏక్తారాణి,మధుసూధన్‌రెడ్డి, సత్యనారాయణ, భార్గవి, మనీషా, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చేతి కర్రల పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు గ్రామంలోని వృద్ధులకు బుధవారం ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల ఆధ్వర్యంలో చేతి కర్రల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోటకూరి బీరయ్య, ఉపసర్పంచ్ వడ్డిగళ్ల బాబు, గవ్వల భాస్కర్, కొక్కలకొండ దేవేందర్, మహేందర్ పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరం

రాజాపేట : మండలంలోని జాల గ్రామంలో ఆర్వీఎం చారిటేబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 331 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు, మార్కెటింగ్ మేనేజర్ ఎం లక్ష్మణ్, కనకయ్య, సంతోష్ కుమార్, వైద్యులు రుక్మిణి, హన్సి, జాస్మిన్, శ్రీరమ్య, వైష్ణవి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దర్శనం వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా జూకంటి కరుణాకర్, ఉపాధ్యక్షుడిగా అనిత, సోమయ్య, కోశాధికారిగా రవి, కార్యదర్శులుగా ఎల్లయ్య, సునిత, కోటేశ్, స్వరూపను ఎన్నుకున్నారు.

జీపు జాతను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

గుండాల : పర్యావరణ పరిరక్షణ కోసం పునరంకితం కావాలంటూ ఇండియన్ టేబుల్స్ థియేటర్స్ అసోసియేషన్ తెలంగాణ ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో చేపట్టనున్న జీపు జాతను విజయవంతం చేయాలని ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ కోరారు. బుధవారం మండలంలోని సుద్దాల గ్రామంలో తెలంగాణ ప్రజా నాట్య మండలి, సీపీఐ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.హరిశ్చంద్ర, పి.సత్యనారాయణచారి, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి



రామన్నపేట: మాట్లాడుతున్న జడ్జి చందన



బీబీనగర్ : బాలికా దినోత్సవంలో పాల్గొన్న రాఘవాపురం అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులు



బొమ్మలరామారం : బహుమతులతో విద్యార్థులు

రామన్నపేట : బాలికలు అన్నిరంగాల్లో రాణించాలని రామన్నపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి చందన అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాలు, లింగ నిర్ధారణ, ర్యాంగింగ్, ప్రేమ వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండి ఉన్నత చదువులు, ఉద్యోగాల సాధనపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గవ్వ జ్యోతీ, న్యాయవాదులు మామిడి వెంకట్‌రెడ్డి, దంతూరి సత్తయ్య, బాలగోని సాయి, కోర్టు కానిస్టేబుల్ చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మల్యాల గ్రామంలో గల కేజీబీవీలో బుధవారం డిస్ట్రిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నారాయయణ రెడ్డి, భువనగిరి సీనియర్ సివిల్ జడ్జీ దశరథరామయ్య, డిస్ట్రిక్ జడ్జీ జయరాజు, అడిషనల్ డిస్ట్రిక్ జడ్జీ మారుతి దేవి, జ్యుడీషయల్ మెజిస్ట్రేట్‌లు నాగేశ్వర్ రావు, కవిత, డీఈఓ సీసీ జయశ్రీ,రాధ, నిర్మలజ్యోతి, పాఠశాల ప్రత్యేక అధికారి లక్ష్మి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, కొండమడుగు, బీబీనగర్, గూడూరు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్థానిక గురుకుల పాఠశాలలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించి బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, మహిళా సాధికారిత జిల్లా కోఆర్డినేటర్ హర్ష, నిఖిత, ప్రాజెక్ట్ అధికారులు స్వరాజ్యం, చంద్రకళ, శైలజ, అంగన్వాడీ సూపర్‌వైజర్లు లలిత, కరుణ, టీచర్లు షాయిదాబేగం, శోభారాణి, రహీమున్నీసా, బాల పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను, మోదుగుకుంటలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, యాదగిరిగుట్ట ఎంపీపీ చిరిగె శ్రీశైలం, ఉపసర్పంచ్ నవ్య, మోదుగుకుంట సర్పంచ్ మామిడి లలితామోహన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఎనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎనీమియా పరీక్షలు నిర్వహించారు. అనంతరం పోష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్, ఆర్‌బీఎస్‌కు టీం డాక్టర్‌లు జయంత్, అనూష, ప్రమీల, అశోక్, ధనమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడమే ధ్యేయం

● ఎమ్మెల్యే మందుల సామేల్



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని రాయగిరి – మోత్కూరు ప్రధాన రహదారిలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పనకబండ చౌరస్తా నుంచి రాజన్నగూడెం వరకు రూ.5.80కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, మోత్కూరు మండల పరిషత్ కార్యాలయం గేటు – పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం వరకు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఆర్అండ్‌బీ శాఖ రామన్నపేట డీఈఈ ఎండీ షహనాజ్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఏఈ మెంట స్వామి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల రామకృష్ణారెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, మండల, పొన్నాల సత్యనారాయణ, రామచంద్రు గౌడ్, నాయకులు గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఆనందమ్మ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన గొలుసుల యాదగిరి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కన్నెబోయిన లింగయ్య యాదవ్ మృతి చెందాడు. బుధవారం ఆయన అంత్యక్రియలకు ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరై లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇటికాల చిరంజీవి, పోలేబోయిన లింగయ్య, గుండిగ జోసఫ్, లింగాల నర్సిరెడ్డి, వల్లంబట్ల పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని నాతాళ్లగూడెంలో నిర్మించిన కమ్యూనిటీ హాలును, జాలుకాల్వలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. నియోజక వర్గంలో సాగునీటి కాల్వలకు నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానన్నారు. కరోనా సమయంలో గ్రామాలకు రద్దయిన బస్సులను పునరుద్ధరిస్తామన్నారు. అనంతరం మండలంలోని గొల్లపెల్లి గ్రామ సమీపంలోని ధర్మారెడ్డి పల్లె కాల్వను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. గ్రామ సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, సర్పంచ్‌లు ఉలిపే మల్లేశం, మద్దెల సందీప్ , ఎంపీటీసీ మోటే నర్సింహ, పాశం సత్తి రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి, బలిదే నాగేశ్వర్ పలుసం సతీష్, గరీషె రవి,పల్లెర్ల సుధాకర్ దైవాదీనం , రాం బాబు , సుధాకర్ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులు పూర్తిచేయాలి

భువనగిరిటౌన్ : అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు సింగన్నగూడెం చౌరస్తాలో అసంపూర్తిగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులను పరిశీలించి పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, నాయకులు బర్రె జహంగీర్,బట్టు రామచంద్రయ్య, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, కైరంకొండ వెంకటేష్, బీసుకుంట్ల సత్యనారాయణ, బర్రె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



మాట్లాడుతున్న మెతుకు సైదులు

మోత్కూరు : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు డిమాండ్ చేశారు. బుధవారం యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ మండల మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కేసుల కారణంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను బర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహా సభలో జిల్లా ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి, జిల్లా కార్యదర్శి కె.మమత, స్టడీ సర్కిల్ జిల్లా కన్వీనర్ టి.ఉప్పలయ్య, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బందారపు దుర్గాప్రసాద్, ఎన్నారం సత్తయ్య, కోశాధికారి డి.శ్రీనివాస్, నాయకులు సోమేశ్వర్, లింగమల్లు, సుబ్రహ్మణ్యంశర్మ, భాస్కరాచారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మండల కేంద్రంలో జరిగిన యూటీఎఫ్ మండల మహా సభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బందారపు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నారం సత్తయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి వెంకటాచారి, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉంచాలి

ఆలేరురూరల్ : రైతులకు నాణ్యమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆలేరు మండల వ్యవసాయ అధికారి దీప్తి అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో అగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్లని పరిశీలించారు. కల్తీ ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ నిర్వాహకులు సిద్దిరాములు, సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తుర్కపల్లి: మండల కేంద్రానికి చెందిన బోరెడ్డి సంతోష్‌రెడ్డి తల్లి బోరెడ్డి సరోజనమ్మ ఇటీవల మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, బాస్కర్‌నాయక్, నల్ల శ్రీకాంత్, బండారి రవి, గడ్డమీది యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాములు

మోత్కూరు : మోత్కూరు మండలం రాగిబావి గ్రామానికి చెందిన రాంపాక రాములును ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేష్ మాదిగ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీఓ కొండూరు పురుషోత్తం మృతికి సంతాపం

గుండాల : మండలానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీఓ కొండూరు పురుషోత్తం అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, సర్పంచ్ చిందం వరలక్ష్మి, ఎంపీటీసీ సుశీల, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు, మాజీ జెడ్పీటీసీలు కొలుకొండ యాదగిరి, విశాలాక్ష్మీ, మందడి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, ద్యాప కృష్ణారెడ్డి, నత్తి లచ్చయ్య, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బొంగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఏపీడీ శ్యామల మాట్లాడుతూ ఉపాధిహామీ పనులను సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామాలవారీగా ఉపాధిహామీ పనుల వివరాలు, ఫిర్యాదులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, వీరమళ్లు, ఏడీవీఓ ఆదిత్య, ఏపీఓ ఈశ్వరయ్య, ఈసీ రమాదేవి పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



రామన్నపేట : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవాన్ని బుధవారం కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు మఠం శశిధర్, నిఖిల్‌స్వామి ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. గణపతిపూజ అనంతరం ఎదుర్కోళ్ల కార్యక్రమం, కల్యాణం నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నీల దయాకర్, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, టీఆర్‌ఎస్‌మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి,బందెల రాములు, సాల్వేరు అశోక్, మిర్యాల మల్లేశం,బొడ్డు అల్లయ్య, జాడ సంతోష్, లవనం రాము, రామిని లక్ష్మన్, నోముల శంకర్ పాల్గొన్నారు.

ప్రజలు భక్తిభావం పెంపొందించుకోవాలి

రామన్నపేట : ప్రజలు భక్తిభావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి దేవాలయం పంచమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కల్యాణ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు బెక్కం నిఖిల్‌స్వామి ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. ఆయన వెంట సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న జగన్మోహన్, గుత్తా నర్సింహారెడ్డి, రామిని రమేష్, జెల్ల వెంకటేశం, వనం చంద్రశేఖర్, ఎండీ అక్రం, రామిని రమేష్, భాస్కర్, సుధాకర్, లింగం, సంతోష్, ప్రసాద్, నోముల ప్రవీన్, పరమేష్, కొమ్ము శేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాతలు, ఇండియన్ రెడ్‌క్రాస్ ప్రతినిధులు

మోత్కూరు : స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారియాదమ్మ దంపతులు తమ కుమారుడు సూరోజు రవికుమార్ జ్ఞాపకార్థం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థి కోఆపరేటివ్ ఉద్యోగి చాతరాశి మాధవి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతుల కోసం రూ.2వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్.ఎన్.చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రవి, ఉపాధ్యాయులు మచ్చగిరి, కరుణాకర్, స్వప్న, ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కర్పూరి ఠాకూర్ ఆశయసాధనకు కృషిచేయాలి



కర్పూరి ఠాకూర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మోత్కూరులో కర్పూరి ఠాకూర్ శత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధన సమితి నాయకులు నిలిగొండ మత్స్యగిరి, చిలుకమర్రి బాబుచారి, కురుమిల్ల నరేష్, రవి, ప్రసాద్, పల్లె పంగ నర్సింహ, ముత్తయ్య, యా కూబ్, సలీం, రవీందర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ : దివీస్ సేవలు అభినందనీయమని సర్పంచ్ వాకిటి భూలక్ష్మమ్మభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండంలోని మసీదుగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దివీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి మందులు అందజేశారు. అదే విధంగా స్కూల్ బ్యాగులు, పాదరక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివీస్ సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైద్యుడు జయంత్‌కుమార్, దివీస్ ప్రతి నిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం

ఆత్మకూరు(ఎం): అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. త్వరలో పదివి కాలం ముగుస్తున్న సర్పంచ్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, ఎంపీడీఓ ఎండీ నిరంజన్, ఎంపీటీసీ యాస కవిత, మర్యాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము,ధూళి నుంచి కాపాడాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్లు నుంచి వస్తున్న దుమ్ము, ధూళి నుంచి కాపాడాలని రైతులు పబ్బతిరెడ్డి కృష్ణారెడ్డి, సావిత్రమ్మ, సురేష్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి కోరారు. రైస్ మిల్లు నుంచి వస్తున్న దుమ్ము, దూళితో దెబ్బతిన్న పంటలను స్థానిక విలేకరులకు చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లు నుంచి వచ్చే బూడిద, వరి పొట్టు, దుమ్ముతో పచ్చని వరి పైరు, చేన్లు మసిబారి పోతున్నాయని దిగుబడి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై రైస్ మిల్లు యజమాని మిట్టపల్లి నగేష్‌ను వివరణ కోరగా మిల్లు నుంచి దుమ్ము, దూళి బయటకు వెళ్లకుండా ప్రత్యేకంగా స్టోరేజ్ హాల్ నిర్మించామని తెలిపారు. హాల్ లీకేజీ కారణంగా దుమ్ము, దూళి బయటకు వెళ్లిందని లీకేజీలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సంక్షిప్త సమాచారం

శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

భువనగిరి : పట్టణంలోని పీఎస్ రెడ్డి అకాడమీ విద్యా సంస్థ డైరెక్టర్ పులుసాని శ్రీనివాస్ రెడ్డిని బుధవారం జిల్లా మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు పోలి శంకర్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిట్టా భాస్కర్‌రెడ్డి, కొంతం పద్మారెడ్డి, మాటూరి బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలపై సర్వే

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి, లక్ష్మీతండా, సోలీపేట్, బండకాడిపల్లి గ్రామాల్లో బడి బయట పిల్లలపై బుధవారం అధికారులు సర్వే నిర్వహించారు. 16 మంది ఒడిషా కార్మికుల పిల్లల ను గుర్తించారు. ఏఎంఓ శ్రీనివాస్ ఇటుక బట్టీ యజమానులతో మాట్లాడి వర్క్ సైట్ స్కూల్‌ల నిర్వహణపై చర్చించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు వెంకటేష్, రమేష్, సీఆర్‌పీలు విశ్వరూపం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు : తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను బుధవారం ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రచ్చ ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సీహెచ్.వెంకటేశ్వర్లు, యాదవరెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలికెట్ తంగళ్లపల్లి రవికుమార్, బీజీఎం డైరెక్టర్ పాస్టర్ జాన్ ప్రసాద్, దినకర్, పాల్‌రాజ్, సుదర్శన్, డేవిడ్, సుధాకర్, జాన్సన్, పాల్, అంద్రయ్య, పోచయ్య , సోమయ్య, పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, చల్లగురుగుల రఘుబాబు, కూర వెంకటేశ్, ఎండీ.జలీల్, గుర్రాల శ్రీనివాస్, చందుపట్ల విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రాముడి శోభాయాత్ర

బొమ్మలరామారం : మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం శ్రీ రాముడి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. జై శ్రీ రామ్ స్టిక్కర్‌లు, కాషాయ జెండాలను ఇంటింటికి పంచారు.అనంతరం స్థానిక హన్‌మాన్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యువ నాయకుడు బండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

గుండాల : కిరాణ షాపుల్లో కూల్ డ్రింక్స్‌పై అదనంగా మెయింటనెన్స్ చార్జీలు తీసుకుంటున్న షాపుల యజమానుల చర్య తీసుకోవాలని కోరుతూ డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ జలకుమారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు గుమ్మడెల్లి పరశురాములు, ఉపాధ్యక్షుడు ఎర్రవెల్లి నాగేశ్వర్, సారయ్య, మత్స్యగిరి, రాజశేఖర్, సుదర్శన్ పాల్గొన్నారు.

రాచకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి

సంస్థాన్ నారాయణపురం: రాచకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, బుజ్జి, నర్సింహ, రమేష్‌బాబు, రమేష్, ప్రవీణ్‌రెడ్డి, రాందాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

తుర్కపల్లి: యాద్రాది నుంచి తుర్కపల్లి మండల కేంద్రం వరకు జరుగుతున్న రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ బుధవారం తహసీల్దార్ దేశ్యనాయక్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో లింగయ్య, మాతయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థల ఆక్రమణపై విచారణ

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సీతానగర్‌లో శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి భవనం నిర్మిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కబ్జా ను అన్యాక్రమణ చేస్తున్నారని వచ్చిన పిర్యాదు మేరకు బుధవారం మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టారు. సర్వేయర్ రవికాంత్‌తో సర్వే చేయించారు. శ్మశాన వాటిక స్థలంలోకి కొద్దిగా జరిగినట్లు నక్షలో కనిపిస్తుందని మున్సిపల్ కమిషనర్ భట్టు నాగిరెడ్డికి నివేదిక అందజేశారు. ప్రస్తుతం భవన నిర్మాణ పనులు నిలిపి వేయాలని ఆదేశించారు.